ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ కూ, తమిళనాడులో లో ఒకే విడత ఎన్నికలకు రంగం సిద్ధమైంది.
2. భారత జర్మనీల మధ్య రక్షణ పారిశ్రామిక రంగంలో సహకారం పెంపొందించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.
3. ఇరాన్ తో శాంతి చర్చలకు వీలు కల్పించే లక్ష్యంతో కాల్పుల విరమనను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 47 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**MORN.WB-FIRST PHASE POLLING:**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ రేపు 16 జిల్లాల పరిధిలోని 152 స్థానాల్లో జరగనుంది. ఈ దశలో మొత్తం ఒక వెయ్యి నాలుగు వందల డెబ్బై ఎనిమిది మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని మా ప్రతినిధి నివేదించారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. సుమారు మూడు వేల అనుబంధ పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం నలభై నాలుగు వేల మూడు వందల డెబ్బై ఆరు బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. వీటిలో ఐదు వేల నాలుగు వందల నలభై నాలుగు బూత్‌లను మహిళలు నిర్వహిస్తుండగా, రెండు వందల ఏడు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలూర్‌ఘాట్, అసన్సోల్ దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాలలో దివ్యాంగులు (PwD) నిర్వహించే రెండు బూత్‌లు కూడా ఉన్నాయి. మొదటి దశ ఎన్నికల్లో ఒక వంద అరవై ఏడు మంది మహిళా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ నిర్వహించబడుతుంది. ప్రశాంతమైన ఓటింగ్ కోసం క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు (QRT), ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సీసీ కెమెరాలు వంటి అన్ని రక్షణ ఏర్పాట్లను కమిషన్ చేపట్టింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ వచ్చే బుధవారం జరగనుంది.

NSD

**TN-ASSEMBLY POLL:**

తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు రేపు ఒకే దశలో పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో ఐదు కోట్ల 73 లక్షల 43 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారని మా ప్రతినిధి నివేదించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారానికి సంబంధించి, రెండో దశ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సీనియర్ బిజెపి నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రేపు పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఆయన మధ్యాహ్నం ఉత్తర 24 పరగణాలలోని దమ్ దమ్, హబ్రా, హుగ్లీలోని సప్తగ్రామ్‌లలో బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు, అనంతరం సాయంత్రం సోనార్‌పూర్‌లో రోడ్‌షో నిర్వహిస్తారు. అదే సమయంలో, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఎన్నికల ప్రచారం కోసం రేపు రాష్ట్రానికి చేరుకుంటారు. ఉదయం కోల్‌కతా చేరుకున్న తర్వాత, ఆయన జోరాసంకో, చక్దహ్ హౌరాలోని ఉదయ్ నారాయణ్‌పూర్‌లలో ర్యాలీలు నిర్వహించనున్నారు. అదనంగా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కల్నా బోంగావ్ సౌత్‌లలో బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు, రేపు సాయంత్రం బర్ధమాన్‌లో రోడ్‌షోతో తన పర్యటనను ముగిస్తారు.

NSD

**ECI-IEVP**:

తమిళనాడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు అంతర్జాతీయ ఎన్నికల సందర్శకుల కార్యక్రమం (IEVP), 2026 రెండో దశను ప్రారంభించింది. న్యూఢిల్లీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్'లో ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీలోని వివిధ దేశాల దౌత్య కార్యాలయాల ప్రతినిధులతో సహా మొత్తం 17 దేశాలకు చెందిన 34 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రతినిధులకు ఈవీఎం పనితీరుపై ప్రదర్శన ఇచ్చారు ఓటింగ్ ప్రక్రియపై ప్రత్యక్ష అనుభవం పొందేందుకు వారు మాక్ పోలింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఈ ప్రతినిధుల బృందం రేపు పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించనుంది. అక్కడ వారు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, జిల్లా కంట్రోల్ రూమ్ లు. మీడియా మానిటరింగ్ సెంటర్లను సందర్శిస్తారు. అంతేకాకుండా, ఈ నెల 23వ తేదీ ఉదయం క్షేత్రస్థాయిలో జరిగే అసలు పోలింగ్ ప్రక్రియను వారు స్వయంగా వీక్షించనున్నారు.

NSD

**RAJNATH-GERMANY:**

రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ తన మూడు రోజుల జర్మనీ పర్యటనలో భాగంగా, భారత్ జర్మనీ రక్షణ పారిశ్రామిక వ్యవస్థల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవాలని గట్టిగా పిలుపునిచ్చారు. 'ఆత్మనిర్భర్ భారత్' అనేది

కేవలం స్వయం సమృద్ధి మాత్రమే కాదని, కలిసి సృష్టించడానికి, అభివృద్ధి చేయడానికి ఆవిష్కరించడానికి ఇచ్చే ఆహ్వానమని ఆయన పేర్కొన్నారు. నిన్న జర్మనీ పార్లమెంటరీ రక్షణ భద్రతా కమిటీని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, నేటి ప్రపంచం సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోందని, సాంకేతిక మార్పుల వల్ల పరిస్థితులు ఎంతో క్లిష్టంగా మారాయని అన్నారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా కొత్త విధానాలను అవలంబించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారతదేశ రక్షణ రంగం అపూర్వమైన మార్పులకు సాక్ష్యంగా నిలుస్తోందని, జర్మన్ పరిశ్రమలతో భాగస్వామ్యం పెరగడం వల్ల ఇరు దేశాలకు గణనీయమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆయన స్పష్టం చేశారు.

NSD

**KERALAM FACTORY INCIDENT:**

త్రిశూర్ జిల్లా, ముండత్తికోడ్ పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 13కు చేరుకుంది. ఈ ప్రాంతంలో నమోదైన అత్యంత దారుణమైన సంఘటనలలో ఇది ఒకటిగా నిలిచింది. గత ఆదివారం తమిళనాడులోని విరుదునగర్‌లో ఉన్న బాణసంచా తయారీ యూనిట్‌లో జరిగిన పేలుడులో 25 మంది ప్రాణాలు కోల్పోయిన రెండు రోజులకే ఈ ప్రమాదం సంభవించింది. ఐదెకరాల వరి పొలంలో ఉన్న ఈ బాణసంచా తయారీ కేంద్రం, ప్రసిద్ధ త్రిశూర్ పూరం ఉత్సవాలను నిర్వహించే రెండు ప్రధాన గ్రూపులలో ఒకటైన తిరువంబాడి దేవస్వం కోసం బాణసంచా సిద్ధం చేస్తోంది. ఏప్రిల్ 24న జరగనున్న బాణసంచా నమూనా ప్రదర్శన కోసం అవసరమైన సామాగ్రిని ఇక్కడ తయారు చేస్తున్నారు.

NSD

**UTTARAKHAND-KEDARNATHDHAM:**

ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ జిల్లాలో ఉన్న కేదార్‌నాథ్ ధామ్ ఆలయ ద్వారాలు భక్తుల దర్శనం కోసం ఈరోజు తెరుచుకోనున్నాయి. యాత్రకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని జిల్లా మేజిస్ట్రేట్ విశాల్ మిశ్రా తెలిపారు. అలాగే, చమోలి జిల్లాలోని బద్రీనాథ్ ధామ్ పోర్టల్స్ రేపు భక్తుల కోసం తెరుచుకోనున్నాయి. యాత్రికుల ప్రయాణం సులభంగా, సురక్షితంగా సాగేలా జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.

NSD

**TRUMP-CEASEFIRE EXTENSION:**

యుద్ధాన్ని ముగించడానికి ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగేలా ఇరాన్‌తో కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రెండు వారాల కాల్పుల విరమణ గడువు ఈ ఉదయం ముగియనున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. పాకిస్థాన్ అభ్యర్థన మేరకు తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, ఇరాన్ ఓడరేవులు తీర ప్రాంతాలపై అమెరికా నౌకాదళం విధిస్తున్న దిగ్బంధనాన్ని కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు, దీనిని ఇరాన్ నాయకులు యుద్ధ చర్యగా అభివర్ణించారు. టెహ్రాన్ ఒక "సమగ్ర ప్రతిపాదనను" సమర్పించే వరకు ఈ దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన చెప్పారు. ట్రంప్ చేసిన ఈ ప్రకటన ఏకపక్షంగా కనిపిస్తోంది, ఇరాన్ అగ్రనేతల నుండి తక్షణమే ఎటువంటి స్పందన రాలేదు, కానీ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు అనుబంధంగా ఉన్న తస్నిమ్ వార్తా సంస్థ మాత్రం, కాల్పుల విరమణ పొడిగింపును ఇరాన్ కోరలేదని పేర్కొంటూ, అమెరికా దిగ్బంధనాన్ని బలప్రయోగంతో ఛేదిస్తామనే హెచ్చరికలను పునరుద్ఘాటించింది.

NSD

**IRAN-NO PLAN TO ATTEND TALKS:**

వాషింగ్టన్ నుండి వస్తున్న పరస్పర విరుద్ధ సందేశాలు ఆమోదయోగ్యం కాని చర్యల నేపథ్యంలో, అమెరికాతో చర్చల కోసం ప్రస్తుతానికి ఇస్లామాబాద్‌కు ప్రతినిధి బృందాన్ని పంపే ఆలోచన లేదని ఇరాన్ స్పష్టం చేసింది. కాల్పుల విరమణ గడువు ముగియనున్న తరుణంలో ఈ ప్రకటన చర్చల అవకాశాలపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. పాకిస్థాన్‌లో ప్రతిపాదించిన చర్చల్లో పాల్గొనే ఉద్దేశం ప్రస్తుతానికి టెహ్రాన్‌కు లేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ తెలిపారు. అమెరికా అనుసరిస్తున్న అస్థిరమైన వైఖరి వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

NSD

**IPL-CRICKET:**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సన్ రైజర్స్ హైదరాబాద్ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. 243 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఈరోజు లక్నోలోని భారత్ రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**WOMEN'S T20 CRICKET:**

మహిళల క్రికెట్‌లో, దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మూడవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఈరోజు జోహాన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే జరిగిన మొదటి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించిన దక్షిణాఫ్రికా మహిళా జట్టు సిరీస్‌లో బలంగా ఉంది. అయితే, ఈ మూడవ టీ20లో విజయం సాధించి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని భారత మహిళా జట్టు గట్టి పట్టుదలతో ఉంది. ఈ సిరీస్‌లో నాలుగవ మ్యాచ్ శనివారం జోహాన్నెస్‌బర్గ్‌లో జరగనుండగా, ఏప్రిల్ 27న జరిగే చివరి మ్యాచ్ బెనోనీలోని విల్లోమూర్ పార్క్‌లో నిర్వహించబడుతుంది.

NSD

**MORN.WB-FIRST PHASE POLLING:** The first phase of polling for the West Bengal Assembly elections will be held in 152 seats covering 16 districts tomorrow.Our correspondent reports that one thousand four hundred seventy-eight candidates are contesting the elections in this phase. ***"The Election Commission of India has made all arrangements to conduct a free, fair and peaceful election.Votes will be conducted in forty four thousand three hundred seventy six booths including nearly three thousand auxiliary booths. Five thousand four hundred forty four booths will be managed by women and there are two hundred seven model booths. Two PwD managed booths are there in Balurghat and Asansol Dakshin assembly constituencies. One hundred sixty seven women candidates are in the fray in the first phase of elections. Hundred percent web casting will be done in all the booths. For a peaceful voting Commission has taken all security arrangements including Quick Response Team QRTs, Flying squads, CC cameras etc.*** The second phase of polling in the West Bengal Assembly elections will be held on next Wednesday.

**TN-ASSEMBLY POLL:** In Tamil Nadu, polling will be held in a single phase for all the 234-Assembly constituencies in the state tomorrow. Our correspondent reports that there are over five crore 73 lakh 43 thousand voters in the state. <><>

**WB-CAMPAIGN - SECOND PHASE:** Senior BJP leader and Union Home Minister Amit Shah is scheduled to lead several campaign programs tomorrow in support of party candidates. According to party sources, he will address public meetings in Dum Dum, Habra in North 24 Parganas, and Saptagram in Hooghly during the afternoon, followed by a roadshow in Sonarpur later in the evening. In a simultaneous push, Uttar Pradesh Chief Minister Yogi Adityanath will arrive in the state tomorrow for election campaigning. After reaching Kolkata in the morning, he is slated to hold rallies at Jorasanko, Chakdaha, and Udaynarayanpur in Howrah. Additionally, Assam Chief Minister Himanta Biswa Sarma will address public meetings in Kalna and Bongaon South, concluding his schedule with a roadshow in Bardhaman tomorrow evening.

**RAJNATH-GERMANY:** Defence Minister Rajnath Singh has said that Aatmanirbhar Bharat is an invitation to co-create, co-develop, and co-innovate, as he made a strong

pitch for enhanced collaborations between the defence industrial ecosystems of India and Germany. Addressing the German Parliamentary Standing Committee on Defence and Security on the day one of his three-day Germany visit yesterday, Mr Singh asserted that the world today is faced with new security threats, and the technological transformation has made the situation highly complex and intricately connected. He said a new approach with the willingness to adapt to the changing environment is the need of the hour.He also asserted that India, under the visionary leadership of Prime Minister Narendra Modi, is witnessing an unprecedented transformation in the defence sector, and increased partnerships with the German industry can yield significant mutual gains. The Defence Minister reiterated that India and Germany are not only strategic partners, but also consequential voices in shaping the global discourse of the present times. During the visit, he will hold bilateral talks with his German counterpart, Boris Pistorius and other senior leaders to further strengthen the strategic defence partnership between the two countries. A Defence Industrial Cooperation Roadmap and Implementing Arrangement for Cooperation in UN Peacekeeping Operations Training are likely to be signed in the presence of both Defence Ministers.

**KERALAM FACTORY INCIDENT:** The death toll in the blast at Mundathikode in Thrissur district has risen to 13, in one of the worst such incidents reported in the region.The incident happed two days after 25 people were killed in an explosion at a fireworks unit in Tamil Nadu’s Virudhunagar on Sunday.The fireworks manufacturing unit, situated on a five-acre paddy field, was preparing fireworks for the Thiruvambady Devaswom, one of the two groups organising the famous Thrissur Pooram. These materials included supplies for a sample fireworks show on April 24.

**UTTARAKHAND-KEDARNATHDHAM:** In Uttarakhand, portals of Kedarnath Dham, located in Rudraprayag district, will be opened for devotees today. District Magistrate Vishal Mishra said that the district administration has completed all arrangements for the yatra. The portals of Badrinath Dham, located in Chamoli district, will be opened for devotees tomorrow. The district and police administration have made extensive arrangements to ensure a smooth and safe pilgrimage.

**TRUMP-CEASEFIRE EXTENSION:** US President Donald Trump has said that he will indefinitely extend the ceasefire with Iran to allow the two countries to continue peace talks to end the war.The announcement came as two-week truce was set to expire this morning. In a Truth Social post, Trump said he is making the move at Pakistan's request. However, he also said he would continue the US Navy's blockade of Iran's ports and shore, which Iran's leaders have called an act of war. He said the blockade of Iranian ports will continue until Tehran presents a "unified proposal" Trump's announcement appeared to be unilateral, and it was not immediately clear whether Iran, or the US ally Israel, would agree to extend the ceasefire, which began two weeks ago. There was no immediate comment from Iran's most senior leaders, but Tasnim News Agency, affiliated with Iran's Revolutionary Guards, said Iran had not asked for a ceasefire extension and repeated threats to break the US blockade by force. Earlier, the White House put on hold Vice President JD Vance's expected trip to Islamabad for a second round of talks as

Tehran. Meanwhile, the United States has imposed sanctions on 14 individuals, entities, and aircraft linked to Iran, targeting networks involved in procuring and transporting weapons and components for the Iranian regime. The action was announced by the US Department of the Treasury Office of Foreign Assets Control, which said those designated are based in Iran, Turkey, and the United Arab Emirates.

**IRAN-NO PLAN TO ATTEND TALKS:** Iran today said it has no plans at present to send a delegation to Islamabad for talks with the United States, citing contradictory messages and unacceptable actions by Washington, further clouding prospects of negotiations ahead of the ceasefire deadline. Iran's Foreign Ministry spokesperson, Esmaeil Baqaei said that Tehran currently has no intention of participating in the proposed talks in Pakistan. He stated that the decision was driven by what Iran views as an inconsistency in the United States' approach.The statement comes amid uncertainty over the possible resumption of negotiations between Iran and the United States. Tehran has so far not confirmed its participation, even as diplomatic efforts intensify to bring both sides back to the table before the expiry of the ongoing ceasefire.**WEST ASIA CONFLICT:** Tensions across West Asia are rising as a fragile ceasefire between the United States and Iran approaches its expiry, with new military and diplomatic developments adding uncertainty to already delicate negotiations. The Pentagon confirmed that United States forces boarded and detained the sanctioned oil tanker M/T Tifani in the Indian Ocean, describing the vessel as part of a network involved in smuggling Iranian crude. The interception took place as the two-week ceasefire window nears its end, signaling continued enforcement actions by Washington despite ongoing diplomatic efforts. At the same time, uncertainty surrounds the next round of talks. US Vice President J.D. Vance has delayed his planned departure from Washington, with the White House holding additional policy meetings to determine the next steps. Iranian participation also remains unclear, raising concerns that negotiations may stall as the ceasefire deadline approaches. President Donald Trump warned that the United States could resume military strikes if talks fail, while expressing confidence in Washington's negotiating position. "I think we're going to end up with a great deal," Trump said, adding that the military remains ready if diplomacy does not succeed. ***"The current ceasefire between the United States and Iran is expected to expire between 3:00 AM and 4:00 AM Dubai time on Thursday, placing growing urgency on mediation efforts. The coming hours will be critical in determining whether the truce is extended, replaced with a broader agreement, or allowed to lapse. The approaching deadline comes amid rising tensions across West Asia. Hezbollah has accused Israel of violating a separate ten-day ceasefire in Lebanon and said it launched rockets and drones toward northern Israel in response, describing the strike as "in defence of Lebanon and its people." Lebanon has also updated the toll from six weeks of fighting between Israel and Hezbollah, reporting 2,454 people killed and more than 7,600 wounded. Recovery operations continue in southern areas, where families are slowly returning to damaged homes while the ceasefire remains fragile. If the***

***US-Iran ceasefire collapses, tensions across multiple fronts in West Asia could escalate quickly, raising fears of renewed military action and broader regional instability."***

**IPL-CRICKET:** In IPL Cricket, Sun Risers Hyderabad defeated Delhi Capitals by 47 runs at the Rajiv Gandhi International Stadium in Hyderabad last night. Chasing a target of 243 runs, Delhi Capitals made 195 runs for the loss of nine wickets in the stipulated 20 overs. Nitish Rana who made 57 was the top scorer for Delhi Capitals. For Sun Risers Hyderabad, Eshan Malinga scalped four wickets, Harsh Dubey took three wickets, Dilshan Madushanka and Sakib Hussain claimed a wicket each. Put in to bat, Sun Risers Hyderabad posted 242 runs for the loss of two wickets in stipulated 20 overs. Abhishek Sharma made 135 unbeaten was the top scorer. He was declared Player of the Match.

Today, Lucknow Super Giants will face Rajasthan Royals at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow. The match will start at 7:30 PM.

**WOMEN'S T20 CRICKET:** In Women's Cricket, South Africa will take on India in the third T20 International of the five-match series at the Wanderers Stadium, in Johannesburg today. The match will begin at 9:30 PM IST. The Proteas Women have started the series strongly, winning the first two matches. The Women in Blue will be eager to bounce back and keep the series alive by securing a win in the third T20I. The fourth match of will take place in Johannesburg on Saturday. The final match on 27th of April is scheduled at the Willowmoore Park in Benoni. The series comes at a time, with the Women's T20 World Cup is less than two months away. Both India and South Africa will use this series as preparation for the global tournament, scheduled to take place in June.<><>